VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

700137

విశాలాంధ్ర

★ 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

7 సంపుటి • విజయవాడ మంగళవారం మార్గశిరం 11-1880 [డిసెంబరు 2-1958] • సంచిక 251

కేరళ పరిపాలన సంస్కరణల కమిటీ నివేదికపై రాష్ట్రశాసనసభ చర్చ

తిరువనంతపురం, డిసెంబరు 1

కేరళ పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదికను ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు రాష్ట్ర శాసనసభలో చర్చనుప్రతిపాదించారు. ప్రస్తుత పరిపాలనా వ్యవస్థలో మూలపుట్టయైన మార్పులను కొనితీరాలన్నదీ కమిటీవారి ఉద్దేశమనీ ఈ సిఫార్సులను ప్రభుత్వం స్థూలంగా ఆమోదించిందనీ ఆయన చెప్పారు.

దేవనూరు జల విద్యుత్కేంద్రం

న్యూఢిల్లీ డిసెంబరు 1

తెలంగాణాలోని దేవనూరు జలవిద్యుత్కేంద్ర నిర్మాణపని పరిశీలన పూర్తి అయిందనీ, వారి నివేదిక నిష్పక్షం కేంద్ర జల విద్యుత్ కమిషన్‌వారు పరిశీలిస్తున్నారని ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ వైనుంగ్ లాల్ జోషీ నేడు లోక్‌సభలో శ్రీ టి. బి. విఠలరావుగారి ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

వేతనాలసంఘం సిఫార్సులపై 15 రోజుల్లో నిర్ణయం

ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

సిఫార్సుల సాధక బాధకాలను గురించి ఇంకా ఆలోచించవలసి వుందని వివరణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, డిసెంబరు 1

రాష్ట్ర వేతనాల సంఘంవారి నివేదికపై ప్రభుత్వం 15 రోజుల్లో ఒక నిర్ణయం చేస్తుందని ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నే డాంధ్రశాసనసభ ప్రశ్నాసమయంలో చెప్పారు.

డిసెంబరు 31వ తేదీన మంత్రివర్గం సమావేశమయినప్పుడు ఈ నివేదికపై చర్చలు జరుపుతారా అని ప్రతిపక్ష నాయకుడు సుందరయ్యగారు అడిగారు

వేతనాల సంఘంవారి సిఫార్సుల సాధకబాధకాలను గురించి ఆలోచించడానికి కొంతవ్యవధి కావాలని సంజీవరెడ్డిగారు సమాధానం చెప్పారు. ఈ సిఫార్సులను అమలు జరపడంవల్ల ఆయాఖర్చులను గురించి ఆయా శాఖలవారు అంచనాలు తయారుచేసి యిచ్చారన్నారు.

అపైనీపై చర్యలు

శ్రీ బంక మూనయ్యగారడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ ఇక్కడే నాయకుడు అపైనీపై ఇంకా ఏవో చర్యలు గైకొనవలసిన అవసరంలేదని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

కృష్ణాబారేజీ పథకం

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారడిగిన ఒక ప్రశ్నకు ఇరిగేషన్ మంత్రి కె. వి. నరసింగరావుగారు జవాబు చెబుతూ కృష్ణాబారేజ్ పథకంక్రింద కాలువల విస్తరణకు మొత్తం 150 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఇందులో 29 లక్షల 50 వేలను బడ్జెటులో కేటాయించామన్నారు. ఇప్పటికే లక్షల వేతేటాయించామన్నారు. పని మొదలే ప్రారంభం కాగలదనికూడా ఆయన చెప్పారు

లాం పశుక్షేత్రం

శ్రీ మందపాటి కాశిరెడ్డిగారడిగిన ఒక ప్రశ్నకు వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు జవాబిస్తూ గుంటూరుజిల్లా లాం పశుక్షేత్రాన్ని అక్కడనుంచి మరోచోటికి మార్చే ప్రతిపాదన లేదన్నారు.

శ్రీ కాశిరెడ్డిగారడిగిన ఒక ప్రశ్నకు ఆయనే సమాధానం ఇస్తూ తణుకు (పశ్చిమ గోదావరి) లో అరటి పరిశోధనాలయాన్ని కొనసాగించాలని యోచన వుందన్నారు. ఇందుకు 70 వేలను కేటాయించామన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారడిగిన ఒక ప్రశ్నకు శ్రీ తిమ్మారెడ్డిగారు సమాధానం ఇస్తూ ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని ప్రభుత్వం కేంద్రపరచడం విషయంలో కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం తమ జవాబేమీ పంపలేదన్నారు.

పరీక్ష ఫలితాల తీరు

శ్రీ ఆదోని రెడ్డిగారడిగిన ఒక ప్రశ్నకు విద్యామంత్రిగారు సమాధానంఇస్తూ ప్రీయూనివర్సిటీ పరీక్షల్లో ఉత్తీర్ణులయిన వారిసంఖ్య ఆంధ్ర, ఉస్మానియా వెంకటేశ్వర యూనివర్సిటీల్లో 47.4, 56.4, 28.68 శాతం వుందన్నారు.

శ్రీ కాశిరెడ్డిగారడిగిన ఒక ప్రశ్నకు కార్మికమంత్రి గుండెయ్యగారు సమాధానంఇస్తూ ఒక పరిశ్రమలో ఒకే కార్మికసంఘం వుండడం హర్షణీయమేనని, కాని కాన్ని అమలు జరపడానికి కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన యిబ్బందులున్నాయని అన్నారు. కార్మికులలో 40 - 50 శాతం ఏ సంఘానికి సభ్యులగావుంటే దాన్ని గుర్తించాలని ఇటీవలకార్మికమంత్రుల సమావేశంలో నిర్ణయించామన్నారు

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ చార్జర్లు, మంత్రులకు కొరత చాలా వున్నదనీ ఈ సమస్యను దాటడంకోసం ఎక్కువ మందికి కారుఫీడు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ చెప్పారు. నిజానికి వుండో లేదో తెలుసుకొనవలసినదే అన్నట్రులకు ప్రారంభోత్సవం చేయడం వల్ల ఈసమస్య వస్తున్నదన్నారు.

శ్రీ కాగిరెడ్డిగారడిగిన ఒక ప్రశ్నకు సమాధానంలో కిరాయిజమీ భూముల్లో యిస్కుకట్టుకొన్నవారిని ఆయిస్కు పీకివేస్తామని కొందరు మోరు బరులు చెప్పించినమాట నిజమేనని రెవెన్యూమంత్రి సమాధానంచెప్పారు

శ్రీ స్వర్ణ వేణయ్యగారడిగిన ఒక ప్రశ్నకు రెవెన్యూమంత్రిగారు సమాధానంయిస్తూ పొడిలకాలూకా ఎమ్మలచెరువుగ్రామంలో హరిజనులు ఇళ్లుకట్టుకొన్నస్థలానికి పట్టాలివ్వడం రద్దు చేశారనీ అక్కడ్నుంచి వెళ్లగొట్టడం రద్దు చేశారనీ చెప్పారు. నెల్లూరుజిల్లా సంగం గ్రామంలో బంజరు భూములను పరిశుద్ధం ఆక్రమించారనీ, వీరి పల్లె గ్రామస్థులకు ఇబ్బంది కలుగుతున్నదనీ, ఆ పరిశుద్ధం మీద చర్య తీసుకొంటున్నామనీ కూడా మంత్రిగారు చెప్పారు.

శ్రీ విశ్వేశ్వరరావుగారడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ నిరసన పంచదార ఫ్యాక్టరీ ముందు యజమానుల కోరిక మేరకు పోలీసులను కాపలి వుంచారనడం సరికాదన్నారు. నిజానికి పోలీసులను పోలీసుస్టేషనులో మాత్రమే వుంచారన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారడిగిన ఒక ప్రశ్నకు కార్మికమంత్రి సమాధానం యిస్తూ 1957 ఆగస్టులో నెల్లూరు, విజయవాడల్లో భారీ అయిన కాకాణిలో ఫ్యాక్టరీకు పెట్టర్ల స్థానాలిస్తుండడం కొత్తవారిని నియమించడానికి వీల్కలుగుతున్నారు. తత్లోగా ఈ ప్రాంతాలను పర్యవేక్షించవలసిందిగా ఇతర ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లను కోరామనీ ఈ ఉద్యోగాలకు అనేకవారి పెన్నకల నిందని బల్లిక్ కర్వీస్ కమిషన్‌ని కోరామనీ ఆయన చెప్పారు.

మధురా నగరంలో 'మహాయజ్ఞం'

2 లక్షల మణుగుల నెయ్యి, 2 లక్షల మణుగుల బియ్యం హోమగుండంలో ఆహుతి

మధుర, నవంబరు 30

ఉత్తర ప్రదేశ్‌లోని మధురవద్ద శనివారం ఒక బ్రహ్మాండమైన "గాయత్రీ మహాయజ్ఞం" జరిగింది. ఏడు మైళ్ళ మేర, 1025 హోమగుండాలు, అయిదురోజులపాటు అహర్నిశలూ జాజ్వల్యమానంగా మండుతూనే వున్నాయి. ఈయజ్ఞ సమయంలో 2 లక్షల మణుగుల నెయ్యి, 2 లక్షల మణుగుల బియ్యం, నూనెగింజలు, మొదలగు వాటిని హోమగుండాలలో దగ్ధం చేశారు. ఇందుకు 500 మణుగుల కట్టెలు తగలడ్డాయి.

ఈ 'మహా యజ్ఞం'లో వివిధ సంపన్నకాలలోపు వయసుగల లక్షా యిరవై అయిదువేలమంది అనిలాహిత బాలికలకు పెండ్లి చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బొంబాయి మున్నగు ప్రాంతాలనుండి వచ్చిన శ్రేష్ఠులంతా మధుర-బృందావనాల మధ్య నిర్మించిన దేవాలయం సమీపంలో ఒక కాకాలిక నగరం నిర్మించారు.

ఈ యజ్ఞసమయంలో 2 లక్షల మణుగుల నెయ్యి, 2 లక్షల మణుగుల ఆహారధాన్యాలు, నూనెగింజలు, బియ్యంహోమగుండాలలో హోమం ఇందుకుగాను 501 మణుగుల కట్టెలు తగలడ్డాయి.

ఈ యజ్ఞ నిర్వాహకులు భక్తుల నుండి 10 లక్షల రూపాయల్ని విరాళంగా సేకరించినట్లు తెలుస్తోంది హిందూమహాసభకు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ నివాస్ చండ్ సేఠ్, అనేకమంది స్థానిక ప్రముఖ కాంగ్రెసు నాయకులు యీ యజ్ఞ నిర్వాహకులుగా వున్నారు.

చివరరోజున యజ్ఞంలో పాల్గొనవలసిందిగా కేంద్ర హోమమంత్రి శ్రీ పంత్‌ను ఆహ్వానించారు. కాని యిందు కాయన నిరాకరించారు.

(ఐ. పి. ఏ.)

బెర్లిన్‌నగర సమస్య

సంప్రతింపులు లేనిచో ఏకపక్షంగా రష్యా సూచన అమలు

—కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, నవంబరు 30.

బెర్లిన్ భవిష్యత్తును గురించి ఆసమస్యాసాల్లోగా సంప్రతింపులు ప్రారంభం కాకపోతే, సోవియట్ తనంతట తానుగా వ్యవహరించి తగుచర్యలు తీసుకుంటుందని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ స్పష్టంచేశారు.

మాస్కోలోని ఆల్బేనియా రాయబార కార్యాలయంలో నిన్న జరిగిన విందులో ప్రసంగిస్తూ కృశ్చేవ్ ఈ విషయం తెలిపారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆల్బేనియా నూతన ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా రూపొందిన పద్నాలుగేళ్ళ పూర్తయాయి. ఈసందర్భంలోనే ఈ విందు జరిగింది.

కృశ్చేవ్ ఇంకా యిలా అన్నారని ఈ విందులో పాల్గొన్న దౌత్యవర్గాల వలన తెలుస్తోంది:

"బెర్లిన్‌నగర సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే మేము కోరుకున్నాము. ఒక రౌండు టేబుల్ సమావేశంలో రష్యా ప్రభుత్వాలతో ఈ సమస్యనుగురించి చర్చించాలనేదే మా అభిలాష. రెండవ ప్రపంచ యుద్ధంలో మా సహాయోధులతో కలిసి స్నేహపూర్వక వాతావరణంలో తిరిగి టోస్టులు త్రుచ్చుకోవాలని మేము ఉవ్విళ్లూరుతున్నాము.

"అలాగే ఆయుధాల తగ్గింపు కూడా బెర్లిన్ విషయమై సంప్రతింపుల ప్రారంభం కాకపోతే పోలియట్ ప్రభుత్వం తాను చేసిన ప్రతిపాదనను తనంతట తానే అమలు జరుపుతుంది."

ఆ తరువాత జర్మనీ ఏకీకరణ సమస్యను గురించి మాట్లాడుతూ కృశ్చేవ్ యిలాఅన్నారని తెలుస్తోంది:

"తూర్పుజర్మనీ సోషలిస్టుప్రభుత్వ వ్యవస్థ ప్రాతిపదికగా జర్మనీని ఏకం చేయాలంటాము - పశ్చిమ జర్మనీ అందుకు ఒప్పుకోదు. అలాకాకుండా పశ్చిమ జర్మనీ ప్రభుత్వ వ్యవస్థ ప్రాతిపదికగా ఈ ఏకీకరణను పాగిద్దామా అంటే తూర్పు జర్మనీ ప్రజా రిపబ్లిక్ అందుకొన్నదూ సమ్మతించదు."

ఇలాని కృశ్చేవ్ మాస్కోలోని ఫ్రెంచి రాయబారి అయిన మారిస్ డెలీజ్‌వైపు తిరిగి "జర్మన్ దురాక్రమణ కారణంగా మా సోవియట్ ప్రజలెంతబాధపడ్డారో, మీ ఫ్రెంచి ప్రజలుకూడా అన్నిబాధలూపడ్డారు. అలాంటప్పుడు ఈసమస్యా పరిష్కారానికి మేమువేస్తున్న ప్రతిపాదన మీరెందుకు సమర్థించరు?"

ఐసెన్‌హోవరు మొండిపట్టు

అగస్టా, నవంబరు 30

పశ్చిమ బెర్లిన్ ప్రజల స్వేచ్ఛా భద్రతల విషయంలో అమెరికా ప్రభుత్వం తనవరకు కాఠిన్యతలను ఎంతమాత్రమూ సడలించేదు అని అమెరికా అధ్యక్షులు ఐసెన్‌హోవర్ నేడు తన విశ్రాంతి కేంద్రమయిన అగస్టాలో ఒక ప్రకటన చేశారు.

విదేశాంగమంత్రి డల్లెస్‌తో సమాలోచనలు జరిపిన అనంతరమే ఆయన ఈ ప్రకటన చేశారు.

తమంత్రాంగుల అనంతరం డల్లెస్ కూడా పత్రికా విలేఖరులకు కలుసుకొని ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. పశ్చిమ బెర్లిన్ ప్రజలకట్ట తమకుగల కాఠిన్యతలను ట్రిటన్, ఫ్రాన్స్‌లుకూడా సడలించేశాయని డల్లెస్ అన్నారు.

అమెరికా సేనాని రంకెలు

బెర్లిన్, నవంబరు 30

పశ్చిమ బెర్లిన్‌లో అమెరికా సేనలపై ఎవరైనా ఏదైనా చర్యతీసుకుంటే అది అమెరికా యుద్ధంపై తీసుకున్న చర్యగానే భావించి స్పందిస్తామని జనరల్ హెన్రీ హోడ్స్ నేడు బెర్లిన్‌లో పత్రికావిలేఖరులతో అన్నారు. యూకేలో అక్కడక్కడా వున్న అమెరికా సేనలన్నిటికీ తమదాకా అధిపతి.

"పశ్చిమ బెర్లిన్‌పై దాడి సంభవిస్తే ఏమిజరుగుతుందో మీకుబాగా తెలిసిన విషయమే" అని ఆయన ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

పశ్చిమ బెర్లిన్‌పై దాడిజరిగితే మీ నిర్వచనం ఏమిటని విలేఖరులు ఆయనను ప్రశ్నించారు.

"పశ్చిమ బెర్లిన్ హోదాకు ఏలాంటిభంగం కలిగినా అది దాడి అవుతుందనే ఆయన తన అభిప్రాయాన్ని వివరించారు.

కూర్పార్మనీ భూభాగంమీదుగా పశ్చిమ బెర్లిన్‌లో రాకపోకలపై అడ

(మిగతా 4వ పేజీలో)

ఫ్రెంచి ఎన్నికలు

డిగోల్ పార్టీకి శాసన సభలో ప్రప్రథమ స్థానం

పారిస్, నవంబరు 30

ఫ్రెంచి శాసనసభకు జరిగిన ఎన్నికల్లో జనరల్ డిగోల్ పార్టీకి శాసనసభలో ప్రప్రథమస్థానం లభించింది.

మొత్తం 465 స్థానాల్లో నూ డిగోల్ పార్టీకి 188 స్థానాలు లభించాయి.

కన్సర్వేటివ్‌లకు 133 స్థానాలు, రాడికల్ పార్టీకి 57 స్థానాలు లభించాయి. కమ్యూనిస్టుపార్టీకి 50 స్థానాలు లభించాయి

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జార్జి మార్షెస్ 1280 ఓట్లు మెజారిటీతో గెలిచారు.

ఇదివరలో ఫ్రెంచి ప్రధానులుగా ఉండిన 14 మందిలోనూ అయిదుగురు ఈ ఎన్నికల్లో ఓడిపోయారు.

వారిలోర్లు: ఎడ్గార్ ఫౌరె (రాడికల్ మితవాది), జాక్‌సూట్ (పోస్టులిస్టు), పియెర్ ఫ్రాన్స్ (రాడికల్ అతివాది), మారిస్ బోర్జెస్ మానోరి (రాడికల్), పియెర్ ఫ్లాన్లిన్ (కన్సర్వేటివ్);

డిసెంబరు 21వ తేదీన రిపబ్లిక్ అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది. డిగోల్ ఎన్నిక ఖాయమని అనుకొంటున్నారు. తన తరువాత ప్రధానిగా ఆయన తనపార్టీవారినే నియమించడం కూడా ఖాయమని అనుకుంటున్నారు.

మధ్యధరా సమస్య

సంప్రతింపులకు సిద్ధమే

ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో

ఫ్రాన్స్ ప్రతిపాదన

పారిస్, నవంబరు 30

మధ్యధరా సమస్యపై సంప్రతింపులకు సిద్ధమని ఫ్రాన్స్ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఫ్రాన్స్ ప్రతిపాదన చేసింది.

ఈ ప్రతిపాదనను ఫ్రాన్స్ విదేశాంగమంత్రి మాంసియర్ పిన్‌టో ఈ రోజు పార్లమెంటు ముందుంచారు.

ఈ ప్రతిపాదనలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ సమస్యపై సంప్రతింపులు జరపడమే కాకుండా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పడాలని కూడా వుంది.

ఈ ప్రతిపాదనలో ఈ సమస్యకు సంబంధించిన అన్ని పక్షాలూ పాల్గొనాలని కూడా వుంది.

ఈ ప్రతిపాదనలో ఈ సమస్యకు సంబంధించిన అన్ని పక్షాలూ పాల్గొనాలని కూడా వుంది.

సంజీవరెడ్డి మంత్రివర్గానికి వ్యతిరేకంగా రాష్ట్ర మంతటా సదస్సులు జరుప నిర్ణయం

హైద్రాబాద్ సమావేశంలో చెన్నారెడ్డివర్గీయుల తీర్మానం

అవసరమైతే కమ్యూనిస్టులతో చేతులు కలపాలని శ్రీ బొమ్మకంటి సూచన

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాద్, నవంబరు 30

సంజీవరెడ్డివర్గానికి వ్యతిరేకంగా నేడిక్కడ శ్రీ చెన్నారెడ్డి నాయకత్వాన సమావేశమైన కాంగ్రెసు శాసనసభ్యులు, కాంగ్రెస్ వాదులు ఒక తీర్మానం చేస్తూ ప్రతి జిల్లా, తాలూకాలోనూ తమవర్గంవారి సదస్సులు జరపాలనీ, బడ్జెట్ సమావేశానికి ముందే రాష్ట్ర సదస్సు జరపాలనీనిశ్చయించారు.

కాంగ్రెస్ నుంచి పూర్తిగా తెగతెంపులు చేసుకోవడమా? లేక మరిమత్తు అనో, సంస్కరణ కమిటీఅనో పోటీసంస్థ ఏర్పరచడమా? అన్న రెండు అంశాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు.

శాసనసభ్యులు ప్రభుత్వ విభాగాలను నిర్మొహమాటంగా విమర్శించకలసిందిగా సమావేశం వారు చేసిన తీర్మానంలో పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంత కాంగ్రెసు నాయకులు, మాజీమంత్రి చార్జర్ ఎం. చెన్నారెడ్డి తీసికి సమావేశకర్తగా ఉన్నారు. అయితుగురు మాజీమంత్రులు, శ్రీ గోపాలరావు ఎర్బోటి, కిల్లారి చంద్రమౌళి, గౌతు లచ్చన్న, కందుల ఓబులరెడ్డి, ఎ. వి. నాగేశ్వరరావుగార్లు; శాసనసభ్యులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, రాము ఆ, కె. పుల్లయ్య, చల్లా సుబ్బారాయుడు, వై. చన్నయ్య, ఎన్. బ్రహ్మయ్య, గోపాలయ్య, ఎం. కొండయ్యచౌదరి, పి. హెచ్. సత్యనారాయణ, టి. జయ్యర్‌దాసు, ఎమ్. రాజేశ్వరరావు, బి. జి. శివయ్య, బి. అప్పారావు, పి. రాజగోపాలరావు నాయుడు, ఆర్. జగన్నాథం పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. వి. రమణ మొదలైనవారు సమావేశానికి హాజరయ్యారు

చార్జర్ చెన్నారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ నిజాయితీగల కాంగ్రెసు వాదులు ఎవరూ నేడు తన విధులను నిర్వర్తించలేకపోతున్నారనీ, కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వమూ అట్టి ధోరణిలో నడుస్తున్నాయనీ అన్నారు. గ్రూపు రాజకీయాల ప్రాతిపదికపై నేడు ప్రభుత్వాన్ని పడిపేస్తున్నారనీ, ముఖ్యమంత్రికి చెందిన ఒక గ్రూపుచేతనే కాంగ్రెస్ కూడా నడుపబడుతున్నదన్నారు. ఇదివరలో కామరాజ్ సమావేశాలు చర్చలు జరిపినట్లు కాంగ్రెస్‌ను బలహీనపరచడానికే ఈ చర్చలు జరుపుతున్నట్టు సంజీవరెడ్డి వర్గంవారు పొరపాటు అభిప్రాయం పడ్డారనీ అన్నారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఐక్యతను సాధించడమే తమ ఉద్దేశ్యమనీ, కాని అధికార గ్రూపువారి ధోరణివల్ల తన వంటివారు కాంగ్రెసులో పనిచేయడమే కష్టంగా ఉందనీ అన్నారు. సత్యత్వ ఫారాలు కొన్ని తరలోవారికే యిస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్‌కు భవిష్యత్తులేదన్న అభిప్రాయంబలపడుతున్నది

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నంతవరకు ఇక కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు అన్న అభిప్రాయం బలపడుతోందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. తమకు, ఇతరులకుమధ్య రాజీవిమయమై కాంగ్రెసు అధిష్టానవర్గంతో జరుగుతున్న సంభాషణలనుగురించి, శ్రీ సంజీవరెడ్డితో జరుగుతున్న సంభాషణల గురించి చెబుతూ శ్రీ చెన్నారెడ్డి ఇల్లా అన్నారు. "నేను ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కేటగిరించుకోవాలన్న దృష్టితో ఈసంభాషణలు జరపడంలేదు. కాంగ్రెసులో కొన్ని పెద్దసాంప్రదాయాలు ప్రవేశించాయి. వాటిని పోగొట్టాలన్నదే నాఉద్దేశ్యం. ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షపదవికి శ్రీ సంజీవరెడ్డిని నియమించిన సందర్భంలో మంత్రివర్గం గ్రూపువారు ప్రవర్తించిన విధానం ఇందుకు ఒక ఉదాహరణ మరుసటి రోజే శ్రీ సంజీవరెడ్డి పదవీ విరమణ చేశారు. ఈ అన్ని పరిణామాల దృష్ట్యా ఏదో ఒక కార్యాచరణకు దిగవలసిన సమయం ఆసన్నమైంది."

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మాట్లాడుతూ అధికార గ్రూపువారు కాంగ్రెసు పతనమైందన్న విషయం ఎవరూ కాదనలేరనీ, అందుచేత కాంగ్రెసులో ఉండటమూ, వైదొలగటమూ, అన్న సమస్య ఏర్పడిందనీ అన్నారు. ఈ సమావేశం అన్ని అభిప్రాయాలను కూలంకషంగా చర్చిస్తుందని భావిస్తున్నారున్నారు.

తీర్మానం ఆమోదించిన అనంతరం శ్రీ చెన్నారెడ్డి మాట్లాడుతూ ఇంత తరచు కొద్ది మంది మాత్రమే ఈ భారం మోశారనీ, ఇప్పుడు సమా

(మిగతా 4వ పేజీలో)

ఆంధ్రప్రభుత్వ పెట్టుబడి సంస్థ అవకతవకలు

దివాలా కంపెనీలకు అప్పులు

హైదరాబాద్, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెట్టుబడిసంస్థ నిర్వహణలో దొర్లిన అవకతవకలను విమర్శిస్తూ 1957-58 సంవత్సరానికి సమర్పించిన మూడవ ఆడిట్ నివేదికను నిన్న శాసనసభవారికందించారు.

తరంగల్లులోని భిలాయ్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనికి 8 లక్షల రుణం మంజూరు చేసి అందులోనుంచి ఈ పెట్టుబడి సంస్థవారు 8,18,590 రూపాయలు ఖర్చు పెట్టారు.

కంపెనివారు అప్పు వాయిదాలను కాని కడ్డీనికాని చెల్లించలేకపోయారు. అందువల్ల అరంకొనిని తాను స్వాధీనం చేసుకొని అప్పటికిప్పుడు పెట్టుబడి సంస్థవారు నిర్ణయించారు. అలా యిచ్చడానికిముందు యంత్రాలను ఒక పద్ధతిలో కొనితీసుకోవడంలేదు 140 శాతం ఖర్చు

కిరంగ్రా కాయు చీ పీరన్న కంపెనివారికి 95 శాతంఅప్పుయిచ్చారు దీన్నిగురించి 1955-56 లో తొలి పారిగా విమర్శించారు. కాబట్టి నేటికీ పరిస్థితిలో మార్పేమీరాలేదు. అసలీ కంపెనివల్ల యజమానికి శ్రద్ధవున్నట్లు కనిపించడంలేదు. అలాంటప్పుడు ఈ కంపెనీ కొనసాగుతుందా అని కూడా అనుమానం కలుగుతోంది.

అప్పు చెల్లించవలసిన గడువులు దాటిపోయినప్పటికీ రుణగ్రస్తులు అప్పులూ వడ్డీలూ చెల్లించడంలేదు.

విజయవాడ అర్బన్ కెరీర్ శిక్షణ సంస్థకు యిచ్చిన అప్పు ఆస్తిరూపాన్ని ఎక్కువగా వుంది. పెట్టుబడిసంస్థ వారు ఈ ఆస్తిని ఎక్కువ మదింపు వేశారు.

ఇరా డి. వి. ఆర్. మిల్స్ ఆర్థిక స్థితి అంత బాగున్నట్లు గోచరించడంలేదు. తుమ్మల్లూరాంతి పెట్టుబడిసంస్థవారు కుదిలక్షలకోలక డివిడెండ్లు కొన్నారు.

పెట్టుబడిసంస్థవారి కార్యాలయ అవసరాలకు మాత్రమే 1957 డిసెంబరు 31 నాటికి 876 రూపాయల వస్త్రం కనిపిస్తున్నది అని ఆడిట్ నివేదికలో పేర్కొన్నారు. (వి. వి)

విశాలాంధ్ర
మంగళవారం 2-12-58
శకమాన మార్గశిరం 11-1880

బెర్లిన్ భవిష్యత్తు

బెర్లిన్ నగర భవిష్యత్తుపై సోవియట్ రష్యా చేసిన ప్రతిపాదనలు పశ్చిమరాజ్యాలలో కలవరం కలిగించాయి. లోగడ చేసుకున్న కమిటీ ఒప్పందాలకు ఏకపక్ష చర్యతో రష్యా రద్దు చేయజూస్తున్నదని సామ్రాజ్యవాదులు దుష్ప్రచారం సాగిస్తున్నారు. కాని బెర్లిన్ సమస్య పూర్వాపరాలను, సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలించిన వారికి సామ్రాజ్యవాదుల గగ్గోలు వెనుకగల అంతరార్థం బోధపడగలదు. పశ్చిమ బెర్లిన్ పై గత 13 సంవత్సరాలుగా తాము కొనసాగిస్తున్న పెత్తనాన్ని వదలుకోవటానికి సామ్రాజ్యవాదులిష్ట పడటంలేదనుకూడా దీని వల్ల స్పష్టమౌతుంది.

బెర్లిన్ నగరం తూర్పు జర్మనీ భూభాగంలో ఉంది. పశ్చిమ జర్మనీ నుండి బెర్లిన్ నగరం చేరుకోవాలంటే తూర్పు జర్మనీ గుండా వందమైళ్ళు ప్రయాణం చేయవలసి ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లరు ఫాసిజాన్ని ఓడించి, బెర్లిన్ నగరాన్ని విముక్తి చేయటంలో సోవియట్ రష్యా, మిగతా మిత్రరాజ్యాలన్నిటికంటె ప్రధాన పాత్ర వహించిన విషయం అందరికీ తెలిసినదే. పంపిణీకి మిత్రరాజ్యాల ఎత్తుగడ దృష్ట్యా, బెర్లిన్ నగర పాలనలో పాశ్చాత్య రాజ్యాలకు కూడా కొంత భాగం ఇవ్వటానికి పోట్సడాం ఒప్పందంలో సోవియట్ అంగీకరించింది. ఈ ఒప్పందం ఫలితంగా బెర్లిన్ నగరం రెండుగా విభజించబడింది. తూర్పు బెర్లిన్ సోవియట్ ఆధీనంలో ఉండగా, పశ్చిమ బెర్లిన్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల ఆధీనంలో వుంది.

తూర్పు జర్మనీ నడిగడ్డపై ఉన్న బెర్లిన్ నగరం రెండుగా విభజించబడి, ఒకభాగం సోషలిస్టు వ్యవస్థలోనూ, మరొక భాగం పెట్టుబడిదారీ వ్యవస్థలోనూ జీవించటం ఎంతో అసహజమైన స్థితి. ఒకే నగరంలో, ఒక లిఫ్టెక్కితే, ఒక రోడ్డు మలుపు తిరిగితే, మరొక ప్రభుత్వ ప్రాంతంలోకి, మరొక ఆర్థిక వ్యవస్థ అమలులోఉన్న ప్రాంతంలోకి ప్రజలు అడుగు పెట్టటం ఎన్ని చిక్కులకు దారి తీస్తుందో వేరే చెప్పనక్కర లేదు. అంతేగాదు, ఈ అసహజమైన పరిస్థితిని అవకాశంగా తీసుకొని పశ్చిమ బెర్లిన్‌లోని అమెరికన్ పాలకవర్గాలు, సరిహద్దులనుండి సరుకులను మూరకపు ద్రవ్యాన్ని దొంగదాటుగా అటూ ఇటూ చేరవేసి, తూర్పు బెర్లిన్ ఆర్థిక వ్యవస్థకు చిక్కులలో పెట్టడానికి లోగడ ఎన్నో దుష్టప్రయత్నాలు చేస్తూ వచ్చారు.

ఈ చిక్కులన్నిటినీ తుదముట్టించి బెర్లిన్‌నగర సమస్యను పూర్వరస్య పూర్వకంగా పరిష్కరించేందుకే సోవియట్ తన ప్రతిపాదనలను చేసింది.

ఈ సూచనల ననుసరించి, తూర్పు బెర్లిన్‌పై తనకు గల సర్వాధికారాలను సోవియట్ వదలుకొని, ఆ భూభాగాన్నంతా తూర్పు జర్మనీ ప్రభుత్వానికి స్వాధీనం చేస్తుంది. పశ్చిమ బెర్లిన్‌ను సైన్యరహిత, స్వతంత్ర పశ్చిమ బెర్లిన్‌నగర రాజ్యంగా ఏర్పరచేందుకు పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించాలి. ఇదీ సోవియట్ సూచనల సారాంశం.

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ పై సూచనలను వివరిస్తూ స్వతంత్ర పశ్చిమ బెర్లిన్ ప్రతిపత్తిని కాపాడటానికి సోవియట్ హామీ ఇస్తుందని, కావాలంటే ఈ ఒప్పందాన్ని విరాసలో సమోదుచేయవచ్చునని కూడా అన్నారు. పశ్చిమ బెర్లిన్ ప్రజలు పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థలో జీవించదలచుకున్నా లేదు కళ్ళయంతరం లేదని, వారి నిర్ణయాన్ని తాము గౌరవిస్తామని అన్నారు. బెర్లిన్ నగరంపై - పశ్చిమ రాజ్యాల సైనిక పాలన మాత్రం అంతం కావాలన్నారు. ఈ ప్రతిపాదనలను ఆమోదించటానికి ఆరు నెలలు పాశ్చాత్య రాజ్యాలకు గడువిస్తున్నామనీ, ఆ ప్పటికీ వారు అందుకు ఆమోదం తెలపకపోతే, తాము మాత్రం తూర్పు బెర్లిన్ నుండి ఖాళీ చేసి, ఆ ప్రాంతాన్ని తూర్పు జర్మనీకి స్వాధీనం చేసితీరుతామని క్రుశ్చేవ్ స్పష్టం చేశారు.

బెర్లిన్ సమస్య పరిష్కారానికి ఇంతకంటె చక్కటి పథకం మరొకటి ఉండబోదు. నిజానికి ఈ ప్రతిపాదనలను సోవియట్ చేయటంలోను, అందుకు తూర్పు జర్మనీ అంగీకరించటంలోను ఎంతో త్యాగం ఇమిడి ఉంది. ఏమంటే సోషలిస్టు దేశం నడిబొడ్డులోని కొంతి భాగం, పెట్టుబడిదారీ వ్యవస్థలో స్వంతత్రరాజ్యంగా ఉండటానికి అంగీకరించటం సామాన్య విషయం కాదు. ప్రపంచాన్ని ముఖ్యంగా యూరప్‌ను, పుట్టకురుపులాగా వేధిస్తున్న ఒకగడ్డు సమస్యను పరిష్కరించటానికి సోవియట్ ఇట్టి పూర్వాపేక్షమైన ప్రతిపాదనలను చేసింది.

అక్రమిత ప్రాంతమైన తూర్పు బెర్లిన్‌నుండి సేనలను ఉపసంహరించాలని, సోవియట్ యత్నిస్తున్నది పాశ్చాత్య రాజ్యాలు ఇందుకు విరుద్ధంగా తమ అక్రమిత ప్రాంతమైన పశ్చిమజర్మనీలో సేనలకు అణ్వాయుధాలను సప్లయి చేస్తున్నారు. సోవియట్ శాంతి కృషికి, సామ్రాజ్యవాదుల దురాక్రమణ ధోరణికి ఎంత టి వ్యత్యాసం!

తూర్పు బెర్లిన్‌నుండి సోవియట్ సేనలు నిష్క్రమించి, ఆ ప్రాంతమంతా తూర్పు జర్మనీ అధీనంలోకి వచ్చినదీనాటి, పశ్చిమ బెర్లిన్‌లో తమ సేనలను అట్టిపెట్టటానికి పాశ్చాత్య రాజ్యాలకు ఏసాకూ లభించదు. కనుక నే సోవియట్ ప్రతిపాదనలను పాశ్చాత్యరాజ్యాలు వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా అధ్యక్షులు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ విదేశాంగమంత్రి లాయడ్‌లు ఇటీవల చేసిన ప్రకటనలు ఇదే విషయాన్ని నిరూపిస్తున్నాయి.

కాని బెర్లిన్ సమస్యను పరిష్కరించకుండా, ఎల్లకాలం అక్కడ తిష్ఠవేయటం సామ్రాజ్యవాదులకు అసాధ్యం. ప్రపంచ రాజకీయాలలో నేడేర్పడిన ఉద్రిక్తత తగ్గాలని కాంక్షించే వారందరూ, బెర్లిన్‌పై సోవియట్ ప్రతిపాదనను బలపరచవలసి ఉంటుంది.

ప్రపంచ శాంతిశక్తుల ఐక్యత దృఢతరమై, సామ్రాజ్యవాదులపై మరింత ఒత్తిడి చేయటం ద్వారానే, ఈ ప్రతిపాదనలకు పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించక తప్పని పరిస్థితులు ఏర్పడగలవు

ఈ విషయంలో భారత ప్రభుత్వంపై ఒక ప్రత్యేక బాధ్యత ఉన్నది. తూర్పు జర్మనీతో భారత ప్రభుత్వం కొన్ని వర్తక ఒడంబడికలను చేసుకున్నదేగాని, ఆ ప్రభుత్వాన్ని ఈనాటికీ గుర్తించలేదు. పశ్చిమ జర్మనీలోని అడినోవర్ ప్రభుత్వాన్ని గుర్తించి, తూర్పు జర్మనీలోని పోషలిస్టు, ప్రభుత్వాన్ని గుర్తించకపోవటం అసహజం మాత్రమేకాదు; అంతర్జాతీయ రాజకీయాలలో వివక్షత కూడా కార్యాచరణం. ఇది భారత విదేశాంగ విధానానికే విరుద్ధం. కనుక ఇకనైనా తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరుతున్నాం.

'శాస్త్ర విజ్ఞానానికి, నైతిక విలువలకు మధ్యసమన్వయం అవసరం'

ప్రధానినెహ్రూ ప్రసంగం

కలకత్తా, నవంబరు 30

అంతర్జాతీయ వివాదాలు పరిష్కారం కావాలంటే శాస్త్రవిజ్ఞానానికి, నైతిక విలువలకు మధ్య సాన్నిహిత్యం పెంపొందాలని, ఇది ఒక వివాహ సంబంధం లాంటిదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రఖ్యాత భారత శాస్త్రవేత్త ఆచార్య జగదీశ్‌చంద్రబోస్ శతవార్షిక జయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సందర్భంలో ఇక్కడ బోస్ ఇన్స్టిట్యూట్ కార్యాలయాలను శాస్త్రవేత్తలు, భారత, విదేశీ విద్యావేత్తలు, విశేష కాయకాయల సమక్షంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు.

ఆసియా తమ ప్రసంగంలో యాంత్రికులు అన్నారు మీరు కేవలం శాస్త్రవిజ్ఞానం గురించి మాత్రమే తెలిసినవారు కాకపోతుంది అలాగాక మీ కొక్క నైతిక విలువ మాత్రమే తెలుసుకోండి. అన్నదూ ఏదోకొన్ని మాటల్ని మాత్రమే గొణిగి వూరుకుంటారు. అందువేత శాస్త్రవిజ్ఞానానికీ, నైతిక విలువలకూ మధ్యసమన్వయం ఈ అవసరాన్ని తూర్పు పశ్చిమ దుస్థితిని మనం బయటపడగల్గుతాం.

అణ్వస్త్ర పరీక్ష నిషేధనలు

"ప్రపంచంలో నేడు అనేకసమస్యలు జటిలమవుతున్నాయి నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షల నిషేధ మనే సమస్యల్ని మనం మహామహులు అనేక సార్లు గాల్చి అవసరమైనంగా పరిష్కరిస్తూంటారు. ప్రపంచ విజ్ఞానమే తక్కువ అని కొట్టిపారేయకూడదు కాదు విజయం సాధించలేక పోతున్నారు. ఒక అంగీకారానికి రాలేకపోతున్నారు. మరి వద్దనుకున్నవి తప్ప మరి తున్నవాళ్ళు కాళ్ళూ యుద్ధాన్ని కాంక్షించరు

"నేడు ప్రపంచం ఒక విషమ పరిస్థితిని చేరుతుంది. ఆలోచనా విధానాల్లో మార్పు రావాలి. అలాగే ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడమే నేడు సర్వకాలాల్లో కాని కెక్కువ కాకుండా అన్న సమస్యల్ని తేల్చగలిగిన సమయం వచ్చింది. ఈ సమస్యలకు పరిష్కార మార్గాన్ని ఎన్నలోచించి చూడి ఈ పరిష్కార మార్గమే నైతికవిలువల్ని సంప్రాప్తి కలుగజేయడం. నైతికవిలువ అంటే కుంకుమ పద్ధతులు మరి సుజ్ఞ మనస్తత్వంతో మాట్లాడుకున్నవి గాక, విశాల దృక్పథంతో ఈ నైతిక విలువల్ని పరిశీలించాలి. అధునిక శాస్త్రజ్ఞానానికి నైతిక విలువలకు మధ్య అభూతాన్ని తొలగించేయాలి. ఇది ఎంతో అవసరం. ఈ శాస్త్రము, నైతికదృక్పథం భారతీయుల మహోన్నత కాలాలనుండి ఒక లక్షణం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ సమస్యల్ని భారతీయ శాస్త్రవిజ్ఞాన పరిశోధనలకు ఆద్యులైన ఆచార్య జగదీశ్ చంద్రబోస్‌లా మాట్లాడేవారు. ఇందు కాయన ఐక్యత దృఢతరమై, సామ్రాజ్యవాదులపై మరింత ఒత్తిడి చేయటం ద్వారానే, ఈ ప్రతిపాదనలకు పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించక తప్పని పరిస్థితులు ఏర్పడగలవు

ఈ విషయంలో భారత ప్రభుత్వంపై ఒక ప్రత్యేక బాధ్యత ఉన్నది. తూర్పు జర్మనీతో భారత ప్రభుత్వం కొన్ని వర్తక ఒడంబడికలను చేసుకున్నదేగాని, ఆ ప్రభుత్వాన్ని ఈనాటికీ గుర్తించలేదు. పశ్చిమ జర్మనీలోని అడినోవర్ ప్రభుత్వాన్ని గుర్తించి, తూర్పు జర్మనీలోని సోషలిస్టు, ప్రభుత్వాన్ని గుర్తించకపోవటం అసహజం మాత్రమేకాదు; అంతర్జాతీయ రాజకీయాలలో వివక్షత కూడా కార్యాచరణం. ఇది భారత విదేశాంగ విధానానికే విరుద్ధం. కనుక ఇకనైనా తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరుతున్నాం.

గుత్తసంస్థల కార్యకలాపాలు

రాజ్యసభలో కమ్యూనిస్టు తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 28

గుత్తపెట్టుబడి వ్యాపారసంస్థల కార్యకలాపాలను విచారించవలసిన పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కాజాబహదూర్ గౌడ్ ప్రతిపాదించిన తీర్మానంపై నేడు రాజ్యసభలో చర్చజరిగింది.

కమ్యూనిస్టుసభ్యులు తమ ప్రసంగాలలో సంపద కొద్దిమంది చేతులలో పోగుపడుతున్నదనీ, ప్రస్తుతం వున్న రంగాలలోనే పరిమితమైన గుత్తసంస్థల పద్ధతిని అరికట్టవలసి వస్తున్నదనీ అన్నారు. శ్రీ భూపేష్ గుప్త మాట్లాడుతూ పెరుగుతున్న పోలీసులు, కార్మిక చట్టాలకు సవరణలద్వారా గుత్తపెట్టుబడిదారులకు ప్రభుత్వ వర్గాల ప్రత్యక్ష ప్రోత్సాహం యిస్తున్నారని అన్నారు.

శ్రీ కె.ఎల్. నరసింహం (ఆంధ్ర) మాట్లాడుతూ ఆంధ్రలో పన్నీయా పొగాకును ఒకే ఒక వ్యక్తి గుత్తసంస్థ కానిస్తే, ధరల నిర్ణయంపై పూర్తి ఆధిపత్యం కలిగియున్నదనీ, తెలిపారు.

మంత్రిసమాధానం చెప్పిన అనంతరం తీర్మానాన్ని సభవారు నిరాకరించారు.

తుకేర్ గ్రామంలో పాక్ జెండా తొలగింపు

కరీంగంజ్, నవంబరు 30

భారత భూభాగానికి చెందిన తుకేర్ గ్రామంలో మూడురోజులక్రితం ఎగురవేయబడ్డ పాకిస్తాన్ జెండా నిన్న అక్కడివుండి పీకివేయబడినట్లు పోలీసుడ అధికారులు ఒక ప్రకటన చేశారు.

సరిహద్దు తగాదాల విషయమై నెహ్రూ - నూన్ ఒడంబడిక ఆధారంగా తటస్థవలయాలు సర్వే కార్యక్రమం ప్రారంభించాయని తెలుస్తోంది.

రైల్వేమాస్టర్లకోరికలు

అల్లాహాబాద్, నవంబరు 30

అఖిలభారత స్టేషన్ మాస్టర్ల, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ల సంఘం సప్తమ వార్షిక సమావేశం నేడిక్కడ సమాప్తమైంది. సమావేశంలో అనేక తీర్మానాల్ని ఆమోదించారు.

కేరళాల సంఘం నిర్మాణ్యకేసిన కాంట్రాక్టు పద్ధత్యాన్ని మరింతకాలం యిచ్చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఆందోళన వెలిబుచ్చారు.

జీతాలపెంపు పద్ధతుల ధరలు రోజు రోజుకీ పెరిగిపోతూన్న తరుణంలో వేతన సంఘ సిఫారసులను ఎట్టి జాప్యం లేకుండా ప్రభుత్వం తక్షణం అమలు జరపాలనికోరారు.

ఆంధ్రలోకూడా వార్తాచిత్ర ప్రదర్శన

అవసరమని ఆంధ్రప్రదేశ్ ఫిలింప్రదర్శకుల మహాసభలో శ్రీ కేస్కర్ ఉద్బోధ

విజయవాడ, డిసెంబరు 1

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్రప్రదర్శకులు కూడా తమిళనాడు, మైసూరు రాష్ట్రాలలోని ప్రదర్శకులవలెనే ఆలోచించి కేంద్రప్రభుత్వ సమాచారశాఖ తయారుచేసే వార్తా చిత్రాలను, డాక్యుమెంటరీలను అన్ని సినిమా హాళ్లల్లోనూ ప్రదర్శించాలని కోరుతున్నారు; కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఫిలిం ప్రదర్శకుల మహాసభ ప్రారంభిస్తూ వ్యక్తం చేశారు. ఈ మహాసభకు బెంగాల్ మోషన్‌పిక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్. కుముదీ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బూర్గుల రామకృష్ణారావు, వెజ్జాడ గోపాలరెడ్డి అనంతశయనం అయ్యంగార్, ఇ. ఎస్. ఎస్. నంబూద్రిపాడ్, మూడుపాటి హనుమంతరావు, ఎస్. ఎస్. కాసన్, ఫిలిం కార్పొరేషన్ అధ్యక్షులు మహాసభ జయప్రదంగా జరగాలని కోరుతూ సందేశాలు పంపారు.

డాక్టర్ కేస్కర్ సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు: చలనచిత్ర పరిశ్రమకు మూలాధారం ఫిలిం ప్రదర్శనలే. ఆంధ్రదేశంలోనూ, తమిళనాడులోనూ సినిమా పరిశ్రమ బాగా అభివృద్ధిపొందింది. తెలుగు ఫిలింలు ఈ పరిశ్రమలో ప్రముఖస్థానంపొందినాయి. చాలా మొబైటరీకరి చిత్రాలను తెలుగువారు తయారు చేశారు. తెలుగువారు తమిళంలో ప్రముఖస్థానం కలిగించింది. కాని దురదృష్టకరమైన ఒక విషయం ఇటీవల కొందరు చిత్రప్రదర్శకులు ఆంధ్రప్రదేశ్‌లో చేశారు. అది సమాచార చిత్రాలకు ప్రదర్శకులూ ఏర్పడటం విచారకరం. నేను చలనచిత్ర ప్రదర్శకులకు ఒకవిజ్ఞప్తి చేస్తున్నాను. వారు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలి. ఫిలిం డివిజన్ తయారుచేసే చిత్రాలు ప్రచారంకొరకే గాక, విద్యా, విజ్ఞాన వ్యాప్తికే తయారుచేస్తున్నది. వినోదం ఇవ్వడంకూడా మాని ప్రధాన లక్ష్యం అయి వున్నది. ఈ చిత్రాల ప్రదర్శన విషయమై ఇటీవల నిర్మాతల సంఘాలతో జరిపిన సంప్రదింపులవల్ల కడదిన ఒప్పందం 1948 ఏప్రిల్‌లో నుండి అమలులోకి వచ్చింది. అందు చేత ఇక్కడి ప్రదర్శకులు కూడా దాన్ని అమలుపరచవలసిందిగా కోరుతున్నాను

డాక్యుమెంటరీ చిత్రాలు లాభపాటి వ్యాపారం కాదని చెప్పుకూ ఆయన ఇలా అన్నారు: కొంతమంది అభిప్రాయ పడ్డట్టుగా ప్రభుత్వానికి ఈ డాక్యుమెంటరీ చిత్రాలవల్ల ఏమీ లాభం కావడంలేదు. కొన్ని సందర్భాలలో 30, 40 కంటుల మాత్రమే పెట్టుబడిపెట్టిన భవనం గిట్టుబాటవుతున్నది కూడా. ఫిలింలు దివి కొక లాభాలు సంపాదించాలనే కాంక్షలేదు అని కేస్కర్ చెప్పారు.

ముడిఫిల్ము కొరత

ముడిఫిలిం కొరతను గురించి మాట్లాడుతూ శ్రీ కేస్కర్ ఇలా అన్నారు: ఫిలిం పరిశ్రమకు ఇప్పటి కిష్టపరిస్థితులు ఏర్పడినమాట నిజమే. ముడిఫిల్ము కోటాల తగ్గింపు దీనికి కారణం. గత ఒకటి రెండు సంవత్సరాలుగా విదేశ మారకద్రవ్య కొరతవల్ల అన్ని పరిశ్రమలకు సంబంధించినట్లుగానే ఈ పరిశ్రమకు చెందిన ముడిఫిలిం దిగుమతులు తగ్గించబడటం జరిగింది. అన్ని పరిశ్రమలూ కూడా ఇబ్బంది పడుతున్నాయి. అందుచేత అన్ని పరిశ్రమలకూ అది నడిచేందుకు త్యాగం తప్పదు. ఈ విషయం నిర్మాతలూ, ఇతర సినిమా పరిశ్రమదారులూ గ్రహించాలి. కాని పొదుపుకు యోగ్యమైనదా అనుకుంటారు. ఈ అత్యవసర పరిస్థితులను యెదుర్కోవాలి. కాబట్టి కంచన లేకపోతే నేను సినిమా పారిశ్రామికులకోర్కెలు తీర్చేస్తానని వాగ్దానం యిస్తున్నాను. నేను వాణిజ్య పరిశ్రమలశాఖలో ముడిఫిలిం దిగుమతులవిషయం మాట్లాడుతాను. కాని ఒక్క సంవత్సరం దక్షిణాది చిత్రాలు చాలా పాడుపడుతుంది 4 గంటలపాటు ప్రదర్శించబడ్తాయి. అది 15,000 అడుగులకు కుదించ వేయగలిగితే చాలా అవసరం. ఇదే గాక ఇతర పొదుపు కార్యక్రమం కూడా కూడ ప్రత్యేకపెట్టడం అవసరం. అన్ని విషయాలలోనూ ఈ ప్రాంతీయ ప్రతినిధుల సలహాలు కూడా పాటించుకోవాలని ఆయన తన ఉపన్యాసం ముగించారు.

అధ్యక్షులు శ్రీ ముఖర్జీ మాట్లాడుతూ సంఘీయులు వ్యక్తిగా పుండి బలం చేకూర్చుకోవాలనీ, కేంద్రంలో రెండవ పెద్ద పరిశ్రమ అయిన సినిమా పరిశ్రమ అభివృద్ధి గావించేందుకు తోడ్పడాలనీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి శ్రీ వి. వి. రంగారెడ్డిగారు తర్వాత ప్రసంగించారు.

ఆసియా, ఆఫ్రికాదేశాల ఆర్థిక సహకార సమావేశం

డిసెంబరు ఎనిమిదినుండి కైరోలో

కైరో, నవంబరు 30

ఆసియా ఆఫ్రికాదేశాల వాణిజ్యమండలుల తరఫున పారిశ్రామిక స్వయపోషణ రంగాలతరఫున రెండు మండలుల పైగా ప్రతినిధులు డిసెంబరు ఎనిమిదవ తేదీ మొదలుకొని పదిరోజుల పాటు కైరోలో సమావేశమవుతున్నారు. ఈ అన్ని దేశాలమధ్య ఆర్థిక, సాంకేతిక, విదేశీమారకం విషయాల్లో సన్నిహిత సహకార సంబంధాలను పెంపొందించడమే ఈ సమావేశ లక్ష్యం.

ఈ సమావేశం జరపాలన్న నిర్ణయం నిజమయి కైరోలో జరిగిన ఆసియా-ఆఫ్రికా సంప్రదాయ సమావేశంలో జరిగింది

భారతదేశంనుండి శ్రీ శాంతిలాల్ మంగళ్‌దాస్ నాయకత్వాన 15మంది సభ్యులగల ప్రతినిధివర్గం ఈ సమావేశంలో పాల్గొంటుంది.

ఇజ్రాయిల్, కైరోకేమాత్రమే ఆహ్వానాలు పంపలేదు.

ఇప్పటికే అన్ని అరబ్బుదేశాలూ, భారత, బర్మా, అఫ్గనిస్తాన్, సైప్రస్, సోమాలియా, ఉత్తర వియత్నామ్, ఉత్తర కొరియా, కాంబోడియా, కాయ్‌లాండ్, నేపాల్, ఫిలిప్పీన్స్, సులయా, జపాను, ఇండోనేషియా, టర్కీ, సైప్రస్, ఘనా, బ్రిటిష్ కామెరూన్స్, లైబీరియా, ఉగాండా మొదలయిన 53 ఆసియా ఆఫ్రికాదేశాలు ఈ సమావేశంలో పాల్గొనేందుకు తమ సమ్మతిని తెలిపాయి.

ఈ సమావేశం ప్రారంభం కావడానికి ముందు అరబ్బుదేశాల వాణిజ్య మండలుల ప్రతినిధుల రెండురోజుల పాటు ప్రత్యేకంగా సమావేశమై ఉమ్మడి అరబ్బు మార్కెట్టును ఏర్పాటు చేయడంగురించి సమాలోచనలు జరుపుతారు.

జాతీయత: అనుకరణ

ప్రధాని నెహ్రూ వివరణ

కలకత్తా, నవంబరు 30

విశ్వవిద్యాలయ భారతదేశంవచ్చి అధ్యయనంచేయడంవల్ల భారత దేశానికి ఆయా దేశాలకు మధ్య స్నేహపూర్వకమూ, సహకారమూ ఏర్పడానికి ఎంతో దోహదిస్తాయని ప్రధాని నెహ్రూ నేడిక్కడ రాజభవన్‌వద్ద సమావేశమైన విశ్వ విద్యార్థులనుద్దేశిస్తూ అన్నారు.

అంతర్జాతీయ విద్యార్థిసంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు. విశ్వవిద్యార్థులు అటు అతిజాతీయతకాకుండా విడిచిపెట్టగల్గుతారు. ఇటు అతి అనుకరణనూ త్యజించాలి మధ్యేమార్గం అవలంబించడం ఉచితం. ఆసియా, ఆఫ్రికా దేశాల అనుభవం మనకు చెప్పేదేమంటే ప్రతి దేశమూ తనదైన పద్ధతిలో అభివృద్ధి చెందాలి. అందుచేత మంచి చెడ్డలు ఎంచి చూడి అన్యదేశ భావాలలో మంచి వుంటే దాన్ని గ్రహించాలి. ఇందుకు మన స్వాయకత అభివృద్ధిస్తుంది. అలాకే అన్యదేశ భావనపరిచయంవల్ల మీ దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు విఘాతం కలుగకుండా మాత్రం జాగ్రత్త వహించాలి.

"నేడు ప్రపంచం జాతీయవాదం అనే పరిధిని అధిగమించివస్తోంది అందుచేత ఏ దేశవాసులైనా ఎంత జాతీయవాదులైనప్పటికీ, అంతర్జాతీయ దృక్పథాన్ని ఏర్పరచుకోవడం ఎంతో అవసరం. ఆసియా, ఆఫ్రికా దేశాలు పరిష్కరించుకోవలసిన సమస్యలు కోకొల్లలుగా వున్నాయి

పేదల్లో కొన్ని అతి క్లిష్టమైనవిగూడా ఈ దేశాల సమస్యల్ని పరిష్కరించాలంటే పరస్పర అవగాహన అవసరం. మీదు మిక్కిలి ఈ అవగాహనకు యింకా విస్తృతపరచుకోవాలిగూడా అని ప్రధాని నెహ్రూ నొక్కివక్కాణించారు.

చంద్రగ్రహంపై కృత్రిమ వాతావరణ సృష్టి

మాస్కో, నవంబరు 30

మూన్యాదు రోదసీ స్థావరం చంద్రగ్రహంపై విడగానికి అనుకూలమైన కృత్రిమ వాతావరణంసృష్టించడం జరుగుతుంది.

చంద్రగ్రహంపై విడగానికి కల ఇబ్బందులు గురించి వివరిస్తూ ప్రొఫెసర్ గిలియో పోగ్రోవ్‌స్కీ "యువ జన విజ్ఞానం" అనే పత్రికలో ఒక వ్యాసం వ్రాశారు. అందులో అయన ఈ విధంగా తెలియజేశారు: రోదసీ నౌక విడగానికి తగు వాతావరణం అక్కడ లేకపోవడమే చాలా కష్టాలకు యీ యిబ్బందులకు కారణం.

రోదసీనౌక చంద్రగ్రహాన్ని సమీపించే సమయం ఒక చిన్న కాలాటను విడిచిపెట్టవలసివుంటుంది. అది ఉల్కాజేగంలో పెళ్ళి చంద్రగ్రహాన్ని పరిశీలిస్తూ ఉంటుంది. చంద్రగ్రహోపరితలం దట్టమైన ధూళి పొరతో కప్పబడివున్నదని తెలుసుకున్నారు. కాలాట్ చంద్రగ్రహాన్ని ఢీకొనగానే యీ ధూళి అత్యధికంగా పైకి ఎగుపడుతుంది; అలా పడుటయందు అత్యధిక ఉష్ణోగ్రత కూడా ఏర్పడుతుంది కాబట్టి కొంత ధూళిఉద్భవించి ఒక దట్టమైన వాయుమేఘం ఏర్పడుతుంది. ఈ మేఘంవుండగా, దూసుకుపోవడానికి రోదసీనౌకకు ఎక్కువకాలం పడుతుంది. ఈ మేఘంలో జానీకాన్ని నిరోధించి, అదుపులో పెట్టడానికి పుడకలుగవలసివుంటుంది. కాగా అదనపు భారాన్ని, ఒక విధమైన భారత వుంటుంది. అలా చంద్రగ్రహాన్ని సమీపించినప్పుడు దానిని ఢీకొని మరి కొంత ధూళిని లేపుతుంది అవిధంగా దట్టమైన వృత్తిని 'వాతావరణం'లో నుండి రోదసీనౌక పయనిస్తుంది. ఈ వాతావరణపు పొరలోకి చూచుంటే నౌక వేగం కాస్త తగ్గి నెమ్మదిగా చంద్రగ్రహంపై దిగగలదు (ట్రాస్)

ఎరువుల ఫ్యాక్టరీ

గుంటూరు, నవంబరు 30

ఆంధ్రప్రభుత్వం రాష్ట్రంలో ఒక ఎరువుఫ్యాక్టరీ నిర్మాణానికి ఆలోచిస్తున్నదని నిన్న సాయంత్రం ఇక్కడ వాణిజ్యమండలివారి సభలో ప్రసంగిస్తూ పరిశ్రమల మంత్రి సంజీవరెడ్డిగారు చెప్పారు.

ఇందులో ప్రభుత్వం కొంత డబ్బు పెడుతుందని మిగతా డబ్బుకోసం తగు పథకాలు వేస్తుందని, అందుకని ధనవంతులు ముందుకు రావాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో అపారంగావున్న ప్రకృతి సంపదను ఆంధ్ర వ్యాపారులు వినియోగించుకోవలసి వుపడం చాలా శోచనీయమని ఆయన అన్నారు.

భారత వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ భాసాల్ ఆ సంస్థలో ప్రసంగిస్తూ ఒటి రెండు పెద్ద పరిశ్రమలను నెలకొల్పడంవల్ల ఆశించిన పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. అందుచేత మంచి చెడ్డలు ఎంచి చూడి అన్యదేశ భావాలలో మంచి వుంటే దాన్ని గ్రహించాలి. ఇందుకు మన స్వాయకత అభివృద్ధిస్తుంది. అలాకే అన్యదేశ భావనపరిచయంవల్ల మీ దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు విఘాతం కలుగకుండా మాత్రం జాగ్రత్త వహించాలి.

"నేడు ప్రపంచం జాతీయవాదం అనే పరిధిని అధిగమించివస్తోంది అందుచేత ఏ దేశవాసులైనా ఎంత జాతీయవాదులైనప్పటికీ, అంతర్జాతీయ దృక్పథాన్ని ఏర్పరచుకోవడం ఎంతో అవసరం. ఆసియా, ఆఫ్రికా దేశాల పరిష్కరించుకోవలసిన సమస్యలు కోకొల్లలుగా వున్నాయి

ఎం. ఎస్. సి. డిగ్రీకి అర్హులు

కాకినాడ, డిసెంబరు 1

ఈ క్రింది పేర్కొన్నవారు ఎం. ఎస్. డిగ్రీ (ప్రథమశ్రేణి)కి అర్హులని ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు నిర్ణయించారు.

శ్రీయుతులు ఎల్. ఎస్. ఎం. దీక్షితులు, కె. నాగేశ్వరరావు, పి. శేషరామమూర్తి, పి. సూర్యనారాయణమూర్తి.

కాకినాడ పోర్టులో రైల్వేకార్మికసభ

కాకినాడ, నవంబరు 28

దక్షిణరైల్వే ఎస్టాబ్లిషుమెంటు యూనియన్ రాజమండ్రి బ్రాంచి ఆధ్వర్యాన కాకినాడ పోర్టులో నవంబరు 28 న శేషీన బహిరంగసభ జరిగింది. ఈ సభకు శ్రీ ఎస్. వి. రమణరావు గారు అధ్యక్షత వహించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కనకరాజశర్మగారు ఉపన్యసిస్తూ దక్షిణరైల్వేలో లేబర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్‌కలిసి ఐక్యరైల్వే కార్మికుల బాధ్యతను వహించి కృషిచేయాలని కోరారు.

తరువాత శ్రీ మల్లేడి, ఎ. దుర్గారావు, కాపుసంక్షేమసమితి, వి. సూర్యనారాయణగార్లు స్థానిక విషయాలపై మాట్లాడారు.

అనంతరం, కాకినాడలో కనకల ఫలితంగా యిల్లు, పొదుపులు కోల్పోయిన రైల్వే కార్మికులకు మూడువేల రూపాయల యిప్పించాలని రైల్వే అధికారులను కోరుతూ తీర్మానించారు.

కాకినాడ పోర్టు రైల్వే నిర్బంధ భవనాలకు రైలుమార్గానికి సిగ్నలింగు, ఫుట్‌బ్రిడ్జి ఏర్పాటుచేయాలని, కాకినాడ పోర్టులోపున్న పంటిగుండు యార్డులోపున్న లెవల్ క్రాసింగు గేట్లకు ఒక గేటుకు సర్వీసు చేయాలని, లోకోపెడ్డుమీద స్టేషన్ వద్దకు, పంటింగుయార్డు వద్దకు ఎలక్ట్రిక్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

సోవియట్ వర్తకం

కేంద్ర ప్రభుత్వ బాధ్యతలు రిపబ్లిక్ ప్రభుత్వాలకు ధఖలు

మాస్కో, నవంబరు 28

ఇంతవరకు సోవియట్ మంత్రివర్గంలో ఉన్న వర్తకశాఖను సుప్రీం సోవియట్ ఇప్పుడు రద్దు చేసింది. సోవియట్‌లోని వివిధ 15 రిపబ్లిక్ ప్రభుత్వాల అధికారాలను పటిష్టపరిచి సోవియట్ వర్తకాభివృద్ధి బాధ్యతను వాటికి అప్పగించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం జరిగింది.

అలాగే అటవీధాన్యాల ఉత్పత్తి శాఖనుకూడా రద్దుచేస్తూ సుప్రీం సోవియట్ నిర్ణయించింది. దీనివలన వివిధ రిపబ్లిక్‌లలో మంత్రివర్గాల ప్రత్యేక శాఖలే ఆ శాఖల ధాన్యాల ఉత్పత్తి సమితి సంస్థలను ఏర్పాటు చేశాయి. విలియాడో కోర్నీట్స్ అనే మంత్రిని ఈ సమితికి అధ్యక్షులుగా నియమించారు. (టాస్)

రేడియో

బుధవారం, డిసెంబరు 3

విజయవాడ

ఉదయము. 6.30 సుప్రభాతము, 6.40 భక్తిరంజని 7.0 (తెలుగు), 7-15 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం (హైదరాబాద్‌నుండి రికార్డు), 7.45 సంగీత కచేరి, మధ్యాహ్నం: 1.0 వాద్యసంగీతము, 1.30 సంధ్యా మహర్జి, 1.50 (తెలుగు), సాయంత్రము 3.0 మహిళా లోకం విద్యార్థులకు 3.30 తర్కమీమాంస శేషగిరిరావు బయోలజీ, 3.45 ఉర్దూ విద్యార్థులకు, 6.0 స్థానిక ప్రసారములు, 6.15 గ్రామస్థులకు, 7.0 (తెలుగు), 7.15 గ్రామస్థులకు, 7.30 (మద్రాసునుండి రికార్డు), 8.0 భక్తిపర్వ - నాటిక (విజయవాడ నుండి రికార్డు), 8.30 హైదరాబాద్ ఎ కథలు, 9.15 లలిత సంగీతం, 9.30 ఎమ్. ఎస్ సుబ్రహ్మణ్యం, 10.0 హైదరాబాద్ ఎ కథలు 10.30 సమాప్తి

హైదరాబాద్ (బి)

ఉదయము 6.30 సుప్రభాత్, 7.0 (తెలుగు); 7.15 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం; 7.45 సంగీత కచేరి, మధ్యాహ్నం: 12.30 సుగమ సంగీత్, 1.0 రంగవల్లి, 1.30 సి భువనేశ్వరి, 1.50 (తెలుగు), 2.10 వాద్యసంగీతం, 3.30 సి భువనేశ్వరి, 3.0 మహిళా విద్యార్థులకు (విజయవాడనుండి రికార్డు), 3.30 మహిళా సంగీతము, 3.45 ఉర్దూ విద్యార్థులకు, సాయంత్రము 6.15 గ్రామస్థులకు, 7.0 (తెలుగు), 7.15 గ్రామస్థులకు, 7.30 (మద్రాసునుండి రికార్డు), 8.0 భక్తిపర్వ - నాటిక (విజయవాడ నుండి రికార్డు), 8.30 హైదరాబాద్ ఎ కథలు, 9.15 లలిత సంగీత్, 9.30 ఎమ్. ఎస్ సుబ్రహ్మణ్యం, 10.0 హైదరాబాద్ ఎ కథలు 10.30 సమాప్తి

వంశధార ప్రాజెక్టు తక్షణం నిర్మించాలి

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు మహాసభ అభ్యర్థన

అనుదాలపల్లి, నవంబరు 28

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూవస్తున్న దివాళాకోరు విధానంవల్ల వంశధారప్రాజెక్టు నిర్మాణం ఏండ్లు తరబడి వాయిదా పడుతున్నందున విచారం వెలిబుచ్చుతూ ఈ ప్రాజెక్టునూ, నాగావళిపై రిజర్వాయరునూ ప్రభుత్వం తక్షణమే నిర్మించాలని శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టుపార్టీ తృతీయ మహాసభ 21, 22, 23 తేదీలలో అనుదాలపల్లిలో జరిగింది. మహాసభ నిర్వహణకు శ్రీ మూర్తు దర్శనాథం, శ్రీ కరణంగారి ప్రసాదరావు, శ్రీ కె. యస్. ప్రసాద్ గార్లతో అధ్యక్షవర్గాన్ని శ్రీ దారపు గోవిందరాజులు, శ్రీ కనకాల రామలింగాచారి, శ్రీయం రామారావుగార్లతో సాహిత్య సంఘాన్ని ఎన్నుకొన్నారు.

వివిధ శాఖలకు నుండి 85 మంది ప్రతినిధులు, 10 మంది ఆహ్వానితులు మహాసభకు హాజరయ్యారు.

గంటి రామేశ్వరరావు మొదలగు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ త్యాగదీక్షతో పీడిత ప్రజానీకాన్ని సంఘటితపరచి బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మాణపరచాలని అధ్యక్షవీరునుండి మూర్తు దర్శనాథగారు ఉద్బోధించారు.

